**విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్**

**<u>పత్రిక ప్రకటన</u>**

ది. 17.08.2017 వ తేదిన కమిషనర్ ఆఫ్ పోలీసు, విజయవాడ సిటి శ్రీ డి.గౌతం సవాంగ్, ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ ట్రాఫిక్ వారి ఆద్వర్యంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు మరియు మధ్యహన్నం 3 గంటల నుండి 4 గంటలవరకు విజయవాడ సిటీలోని వివిధ ప్రాంతాలలో వాహనదారులకు సీట్ బెల్ట్ మరియు రహదారి భద్రత పై అవగహన కల్పించినారు.

ఇందులో భాగంగా విజయవాడ సిటీలోని 1. పి.యస్.ఆర్. బొమ్మ 2. జోజీనగర్ చర్చ్ నుండి ఆర్.టి.సి.వర్క్ షాప్ రోడ్ 3. ఆర్.టి.ఏ. జంక్షన్ 4. వారధి జంక్షన్ 5. సీతన్నపేట గేట్ 6.ఆంధ్రప్రభ కాలనీ 7. . రామవరప్పాడు సెంటర్ 8. రమేశ్ హాస్పిటల్ సెంటర్ 9.పి.వి.పి.సెంటర్ 10. వి.ఆర్.సిద్దార కాలేజీ వద్ద ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు మరియు 1.ప్రకాశం బ్యారేజి 2. గొల్లపూడి “Y” జంక్షన్ 3.రైతుబజార్ జంక్షన్ 4.నేతాజీ బ్రిడ్జ్ జంక్షన్ 5.ఫుడ్ జంక్షన్ 6.పైపుల రోడ్ జంక్షన్ 7.ఎనికిపాడు 100 ఫీట్ రోడ్ సెంటర్ 8. యన్.టి.అర్.సర్కిల్ 9. సిద్ధార్ధ కాలేజీ 10. తాడిగడప 100 ఫీట్ రోడ్ సెంటర్ వద్ద మధ్యహన్నం 3 గంటల నుండి 4 గంటలవరకు ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులకు సీట్ బెల్ట్ పై అవగహన కల్పించినారు.

కారులలో ప్రయాణిస్తున్న వారిని ఆపి సీట్ బెల్ట్ ధరించాలి అని మర్యాదపూర్వకంగా, గులాబి పూలను ఇచ్చి తెలిపినారు మరియు సీట్ బెల్ట్ యొక్క ఆవశ్యకతను తెలియపరిచినారు. సీట్ బెల్ట్ దరించిన యడల రోడ్ ప్రమాదాలు సంభవించినపుడు తమ ప్రాణలు ఏ విధముగా రక్షించు కోనవచ్చూనో తెల్పి, సీట్ బెల్ట్ ధరించనప్పుడు జరుగు ప్రమాదాలు వలన ప్రాణాపాయములు ఏ విధముగా సంభవించు చున్నాయో వివరించి చెప్పినారు. ట్రాఫిక్ రూల్స్ మరియు రహదారి భద్రత లను పాటించి తమ గమ్య స్థానాలను సురక్షితముగా చేరాలని కోరినారు.

పై నా తెలపబడిన కార్యక్రమములలో ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ టి.నాగరాజు గారు, ఎ.సి.పి ట్రాఫిక్ –3 శ్రీ టి.మురళీకృష్ణ గారు, ఎ.సి.పి.ట్రాఫిక్-2 శ్రీ.డి.శ్రవణ్ కుమార్ గారు, ఎ.సి.పి. ట్రాఫిక్-1 శ్రీ యం.వెంకటేశ్వర్లు గారు, మరియు వివిద స్టేషన్లలో పనిచేస్తున్నట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు మరియు సబ్ ఇన్స్పెక్టర్లు లు, సిబ్బంది పాల్గున్నారు.

@@@